**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు — జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు — మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 274 | సోమవారం 05-05-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## లోయలో పడ్డ ఆర్మీ వాహనం..

### ముగ్గురు జవాన్లు మృతి

**శ్రీనగర్, మే 04:** జమ్మూ కాశ్మీర్‌లోని రాంభన్ జిల్లాలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆర్మీ జవానులతో వెళ్తున్న వాహనం లోయలో పడింది. ఈ ఘటనలో ముగ్గురు జవాన్లు అక్కడికక్కడే మృతి చెందారు. పలువురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న ఆర్మీ అధికారులు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. దాదాపు 700 అడుగుల లోయలో ఈ ఆర్మీ వాహనం పడిపోయింది. జమ్మూ నుంచి శ్రీనగర్‌కు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుందని ఆర్మీ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఇక ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతోన్నాయి. ఈ సహాయక చర్యల్లో ఆర్మీ అధికారులు, కాశ్మీర్ పోలీసులు, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌తోపాటు స్థానిక వాలంటీర్లు పాల్గొన్నారు.



**త్రివిధ దళాలతో ప్రధాని సమావేశాలు**

**త్రిముఖ దాడులకు సిద్ధం.. బ్లూప్రింట్ రెడీ**

**వారంలో కార్యాచరణ, నిర్దిష్ట చర్యలు!**

**పాక్‌పై భారీ దాడికి సంకేతాలు.. వేగంగా పరిణామాలు**

# కొట్టేది గట్టిగానే

**న్యూఢిల్లీ, మే 4: సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ.. ఉగ్రవాదుల స్వర్గధామంగా మారిన దాయాది దేశం పాకిస్థాన్‌పై భారత్ భారీ దాడికి సిద్ధమైందా? ప్రపంచ దేశాలకు తమ చర్య కనిపించేలా పెద్ద దెబ్బ కొట్టనుందా? బాలాకోట్ తరహా ప్రతీకారమైతే ఇప్పటికే జరిగి ఉండేదా? అలా కాకుండా.. నష్టాన్ని ప్రపంచానికి కనిపించేలా భారత ప్రభుత్వం సిద్ధమైందా? త్రివిధ దళాలతో.. త్రిముఖ వ్యూహంతో పాక్ నడ్డి విరచనుందా? వేగంగా మారుతున్న పరిణామాలు ఈ ప్రశ్నలకు అవుననే సమాధానం చెబుతున్నాయి. ఆదివారం తాజాగా నియంత్రణ రేఖ(ఎల్‌వోసీ) వెంబడి ఎనిమిది చోట్ల పాక్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడగా.. భారత్ దీటుగా బదులిచ్చింది.**

**న్యూఢిల్లీ, మే 4:**
సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ.. ఉగ్రవాదుల స్వర్గధామంగా మారిన దాయాది దేశం పాకిస్థాన్‌పై భారత్ భారీ దాడికి సిద్ధమైందా? ప్రపంచ దేశాలకు తమ చర్య కనిపించేలా పెద్ద దెబ్బ కొట్టనుందా? బాలాకోట్ తరహా ప్రతీకారమైతే ఇప్పటికే జరిగి ఉండేదా? అలా కాకుండా.. నష్టాన్ని ప్రపంచానికి కనిపించేలా భారత ప్రభుత్వం సిద్ధమైందా? త్రివిధ దళాలతో.. త్రిముఖ వ్యూహంతో పాక్ నడ్డి విరచనుందా? వేగంగా మారుతున్న పరిణామాలు ఈ ప్రశ్నలకు అవుననే సమాధానం చెబుతున్నాయి. ఆదివారం తాజాగా నియంత్రణ రేఖ(ఎల్‌వోసీ) వెంబడి ఎనిమిది చోట్ల పాక్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడగా.. భారత్ దీటుగా బదులిచ్చింది. సరిహద్దుల్లో భారత్ భారీ సైన్యాన్ని, 'ఎయిర్ డిఫెన్స్' వ్యవస్థలను మోహరించింది. ఆర్మీ కదలికల సమాచారాన్ని శత్రుదేశానికి పంపుతున్న ఇద్దరు గూఢచారులను పంజాబ్‌లో అరెస్టు చేసింది. అరేబియా సముద్రంలో యుద్ధ విమాన వాహక నౌకను మోహరించడంతోపాటు.. పాకిస్థాన్ తీరానికి 85 నాటికల్ మైళ్ల దూరంలో.. గుజరాత్ తీరప్రాంతంలో నౌకాదళ విన్యాసాలను నిర్వహిస్తోంది. లద్దాఖ్, జమ్మూకశ్మీర్ బేస్‌లలో భారత వాయుసేన మోహరించింది. అంతేకాదు.. రక్షణ వ్యవస్థలైన ఇగ్లా-ఎసలను అత్యవసరంగా పెద్దమొత్తంలో కొనుగోలు చేస్తోంది. ఇప్పటికే అందుబాటులో ఉన్న ఇగ్లా-ఎస్, ఇతర క్షిపణి రక్షణ వ్యవస్థలను సరిహద్దులకు తరలించింది. స్ట్రాటోస్పిరిక్ ఎయిర్‌షిప్ ప్లాట్‌ఫామ్ తొలి విమాన పరీక్షను విజయవంతంగా పూర్తిచేసింది. అటు ప్రధాని మోదీ వరుసగా త్రివిధ దళాధిపతులను భేటీ అవుతూ.. సర్వసన్నద్ధతపై ఆరా తీస్తున్నారు. మరోవైపు పాకిస్థాన్‌లో యుద్ధ భయం నెలకొంది. రోజూ ఏదో ఒక ప్రకటన చేస్తున్న ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ గగనతల యుద్ధం తప్పదని తాజాగా వ్యాఖ్యానించారు. యుద్ధం వస్తే బ్రిటన్‌కు పారిపోతానని ఏకంగా ఓ ఎంపీ ప్రకటన చేయగా.. అణుబాంబులు వేస్తామంటూ రష్యాలోని పాక్ రాయబారి భారత్‌ను హెచ్చరించారు. అయితే.. భారత్‌తో యుద్ధమే వస్తే.. ఆయుధాల పరంగా పాకిస్థాన్ చావుదెబ్బ తినే ప్రమాదాలున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. శతఘ్నుల్లో వినియోగించే 155 ఎంఎం గుండ్ల నిల్వలు భారీగా పడిపోయాయని, నాలుగు రోజులకు మాత్రమే సరిపోతాయని పాక్ సైన్యాధికారులే చెబుతున్నారు. ఇప్పటికిప్పుడు వాటి తయారీ అసాధ్యమని పాకిస్థాన్ కోర్ కమాండర్ల సమావేశంలో ఆందోళన వ్యక్తం కావడం గమనార్హం..!

## కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సూర్యాపేట :** వడ్డెర కులస్తులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. వడ్డెర కులస్తులకు తమ ప్రభుత్వంలో పెద్దపీట వేయబోతున్నామని అన్నారు. ఇవాళ(ఆదివారం) కోదాడ పట్టణంలో వడ్డే ఓబన్న విగ్రహాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ... దేశంలో మొట్టమొదటిగా బీసీ కుల గణనను తెలంగాణ పూర్తి చేసిందని అన్నారు. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో చేసిన బీసీ కులగణనను కేంద్రం అవలంబిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బీసీ చట్టం చేసింది కాంగ్రెస్ పార్టీనే, జనాభాకు అనుగుణంగా బీసీలకు న్యాయం చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అలాగే కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల పనులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. రెడ్లకుంట, శాంతినగర్, పాలేరు-మోతె ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులపై సమీక్షించారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గంలోని ఎన్ఎస్పీ కాల్వలపై కూడా అధికారులతో మాట్లాడారు. అధికారుల పని తీరుపై మంత్రి ఉత్తమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దని త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

## అకాల వర్షం.. తీరని నష్టం

**మండు వేసవిలో భారీ వర్షంతో సర్వత్రా అతలాకుతలం**



**హైదరాబాద్:** ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో గాలివాన హోరెత్తించింది. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఆయా ప్రాంతాల్లో గంటల కొద్దీ వాన దంచికొట్టింది. పిడుగులు పడి ఆరుగురు, చెట్టు కూలి ఓ బాలుడు, విద్యుదాఘాతంతో మరొకరు మరణించారు. పెనుగాలులు, భారీ వర్షానికి వేలాది ఎకరాల్లో మామిడి, వరి, బొప్పాయి, మొక్కజొన్న, అరటి పంటలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా మామిడి, వరి రైతులకు భారీ నష్టం వాటిల్లింది. ఈదురుగాలులకు చాలా చోట్ల భారీ వృక్షాలు, చెట్లు, విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షపు నీరు భారీగా రోడ్లపై నిలవడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది.

## హైదరాబాద్ అభివృద్ధిపై సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టి

- ఓల్డ్‌సిటీ మెట్రో వేగవంతానికి అదనపు నిధులిస్తాం - ప్రతిష్ఠాత్మకంగా మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ
- అన్నిశాఖల సమన్వయంతో సక్సెస్ చేస్తాం: సీఎస్



**హైదరాబాద్ సిటీ, మే 4:** హైదరాబాద్ నగర అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన రాజధాని నగరంలో సుడిగాలి పర్యటన చేశారు. సీఎస్‌గా బాధ్యతలు చేపట్టాక ఆయన హైదరాబాద్‌లో పర్యటించడం ఇదే తొలిసారి.

ఈ సందర్భంగా రామ కృష్ణారావు మాట్లాడుతూ సీఎం రేవంత్ ఆదేశాల మేరకే నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ఓల్డ్‌సిటీ మెట్రో రైలు మార్గ నిర్మాణ పనుల వేగవంతానికి అదనపు నిధులు కేటాయిస్తామని వెల్లడించారు. వ్యూహాత్మక రోడ్డు అభివృద్ధి ప్రణాళిక (ఎస్ఆర్‌డీపీ) ద్వారా జీహెచ్ఎంసీ నిర్మిస్తున్న ఫ్లైఓవర్, ఇతర మౌలిక సదుపాయాల పనుల్లో వేగం పెంచాలని అధికారులను రామకృష్ణారావు ఆదేశించారు.

### మావోయిస్టులతో చర్చల

## ప్రసక్తే లేదు

**తుపాకులు వీడి..పోలీసులకు లొంగిపోండి..**

**కేంద్ర మంత్రి బండి సంజయ్**



కరీంనగర్: మావోయిస్టులపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. నక్సలైట్ల చేతిలో తుపాకులు ఉన్నాయని చెప్పారు. నిషేధిత సంస్థలతో తాము చర్చలు జరపమని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌లు పోటీ పడి మరి నక్సలైట్లను సపోర్ట్ చేస్తున్నారని చెప్పారు. పోలీసులను, రిపోర్టర్లను చంపితే.. సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌లు ఎందుకు మాట్లాడలేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ఆదివారం కరీంగనర్‌లోని బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీనే నక్షలైట్లను నిషేధించిందని బండి సంజయ్ గుర్తుచేశారు. కాంగ్రెస్ కుల గణనకు, కేంద్రం కుల గుణనకు అసలు పోలికే లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ చేసిన సర్వే అంతా తప్పుల తడక అని విమర్శించారు.

# ఘాటుగా నీట్...

## విద్యార్థుల్ని బెంబేలెత్తించిన ఫిజిక్స్ ప్రశ్నలు



**హైదరాబాద్, మే 4:** భౌతిక శాస్త్రంలో 16 ప్రశ్నలు బెంబేలెత్తించాయి! రసాయన శాస్త్రంలో 15 ప్రశ్నలు బెదరగొట్టాయి!! బోటనీలో 14, జువాలజీలో ఆరు ప్రశ్నలు చాలా కష్టంగా వచ్చాయి! ఒక్కమాటలో చెప్పాలంటే.. వైద్య విద్యలో ప్రవేశాల నిమిత్తం ఆదివారం దేశవ్యాప్తంగా నిర్వహించిన జాతీయ అర్హత పరీక్ష (నీట్-యూజీ 2025) ప్రశ్నపత్రం ఘాటుగా, అత్యంత కఠినంగా ఉంది! రాష్ట్రంలో 190 పరీక్ష కేంద్రాల్లో జరిగిన నీట్ పరీక్షకు 95 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. పరీక్షా కేంద్రాల లోపలికి అనుమతించే సమయంలో అభ్యర్థులను సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. గడియారాలు, ఇతర గాడ్జెట్లను తీసివేయించారు. ఎప్పటిలాగానే.. ఒక్క నిమిషం ఆలస్యం నిబంధనను కచ్చితంగా అమలు చేశారు. రకరకాల కారణాల వల్ల సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోలేకపోయిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు.. లోపలికి అనుమతించాలంటూ సిబ్బందిని బతిమిలాడుకున్నా ఉపయోగం లేకపోయింది. దీంతో వారు కన్నీటిపర్యంతమయ్యారు. కరీంనగర్‌లోని మహిళల డిగ్రీ, పీజీ కాలేజీలో నీట్ పరీక్ష రాసేందుకు ఒక విద్యార్థిని వేములవాడ నుంచి తన తల్లితో కలిసి వచ్చింది. కానీ.. ఆమె మూడు నిమిషాలు ఆలస్యంగా రావడంతో లోపలికి అనుమతించలేదు. కూలీ పని చేసి, పుస్తెలతాడు తాకట్టుపెట్టి అప్పు తీసుకొని తన కుమార్తెకు లాంగ్‌టర్మ్ కోచింగ్ ఇప్పించానని.. ఇలా జరుగుతుందని ఊహించలేదని ఆ తల్లి కన్నీరుమున్నీరు అయింది. ఇటువంటి ఘటనలు అక్కడక్కడ జరిగినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మేడ్చల్ జిల్లా కీసర పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో నీట్ పరీక్షా కేంద్రం వద్దకు చేరుకున్న విద్యార్థులు.. హాల్ టికెట్‌లో ఆ కేంద్రం పేరు ఒకలా, అక్కడ మరొకలా ఉండడంతో అయోమయానికి గురయ్యారు. అక్కడ గతంలో మూర్తి ఇంజనీరింగ్ కళాశాల ఉండేది. గత ప్రభుత్వ హయాంలో ఆ కాలేజీని అద్దెకు తీసుకుని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారు. హాల్‌టికెట్లలో ఆ కేంద్రం పేరు మూర్తి ఇంజనీరింగ్ కళాశాల అని ఉండడం.. అక్కడ గురుకుల పాఠశాల ఉండడంతో విద్యార్థులు ఆందోళన చెందారు. అది తమ పరీక్షా కేంద్రమో కాదో తెలియక అటూ ఇటూ తిరిగి చివరికి అక్కడికి వచ్చేసరికి సమయం మించిపోయింది. దీంతో కొంతమంది విద్యార్థులు పరీక్ష రాయలేకపోయారు. ఇక.. కొన్ని పరీక్షా కేంద్రాల్లో గోడ గడియారాలను ఏర్పాటు చేయలేదు.

# మిస్సైల్ అటాక్..

## ఎయిర్ ఇండియా ఫ్లైట్ అబుదాబికి మళ్లింపు



**న్యూఢిల్లీ:** ఇజ్రాయెల్ కు చెందిన ప్రధాన విమానాశ్రయం టెల్ అవీవ్ కు దగ్గర్లో క్షిపణి దాడి తర్వాత ఇజ్రాయెల్‌కు వెళ్లే ఎయిర్ ఇండియా విమానం అబుదాబికి మళ్లించారు. ఇజ్రాయెల్ నగరంలోని బెన్ గురియన్ విమానాశ్రయం సమీపంలో క్షిపణి దాడి జరిగిన నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. ఢిల్లీ నుండి టెల్ అవీవ్‌కు వెళ్లాల్సిన ఈ ఎయిర్ ఇండియా విమానం అకస్మాత్తుగా ఆదివారం అబుదాబికి మళ్లించారు. అంతేకాదు, ఢిల్లీ – టెల్ అవీవ్ మధ్య విమాన సర్వీసుల్ని మే 6 వరకు నిలిపివేస్తున్నట్లు ఎయిర్ ఇండియా ప్రకటించింది. కాగా, ఎయిర్ ఇండియా విమానం ూా× 139 టెల్ అవీవ్‌లో ల్యాండ్ కావడానికి గంటలోపే క్షిపణి దాడి జరగడం విశేషం. ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ **Flightradar24.com**లోని సమాచారం ప్రకారం, విమానం అబుదాబికి మళ్లించే సమయంలో ఫ్లైట్ జోర్డాన్ గగనతలంలో ఉంది. ఎయిర్ ఇండియా సమాచారం ప్రకారం ఎయిర్ ఇండియా విమానం అబుదాబిలో సాధారణంగా ల్యాండ్ అయిందని, త్వరలో ఢిల్లీకి తిరిగి వస్తుందని తెలిపింది.'ఈ ఉదయం బెన్ గురియన్ విమానాశ్రయంలో జరిగిన ఘటన తర్వాత ఢిల్లీ నుండి టెల్ అవీవ్‌కు 4 మే 2025న బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం **AI** 139ని అబుదాబికి మళ్లించారు. విమానం సాధారణంగా అబుదాబిలో ల్యాండ్ అయింది. త్వరలో ఢిల్లీకి తిరిగి వస్తుంది" అని ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపారు. ఢిల్లీ – టెల్ అవీవ్ మధ్య విమానాన్ని మే 6 వరకు నిలిపివేస్తున్నట్లు కూడా ప్రకటించింది. "మా కస్టమర్లు, సిబ్బంది భద్రత దృష్ట్యా టెల్ అవీవ్‌కు విమాన సర్వీసులు ఇప్పటి నుంచి 2025 మే 6 వరకు నిలిపివేయబడతాయి. క్షేత్రస్థాయిలో ఉన్న మా సిబ్బంది కస్టమర్లకు సహాయం చేస్తున్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో వారికి సహాయం అందిస్తున్నారు" అని ఎయిరిండియా ప్రతినిధి చెప్పారు. ఇలా ఉండగా, ఈ ఉదయం యెమెన్ నుండి క్షిపణిని ప్రయోగించిన తర్వాత ఇజ్రాయెల్ దేశంలోని ప్రధాన విమానాశ్రయమైన టెల్ అవీవ్ కు విమాన రాకపోకలు పాక్షికంగా మూసివేయబడ్డాయని ఇజ్రాయెల్ పోలీసులు తెలిపారు. కాగా, క్షిపణిని ప్రయోగించిన తర్వాత విమానాశ్రయం సమీపంలో నుండి పొగ దూసుకురావడం కనిపించింది. ప్రయాణీకులు కేకలు వేయడం.. భయకంపితులు కావడం అక్కడ కనిపించింది. మిస్సైల్ అటాక్ కారణంగా టెల్ అవీవ్ టెర్మినల్ 3 పార్కింగ్ స్థలం సమీపంలో పది మీటర్ల మేర పెద్ద గుంత ఏర్పడిందని విమానాశ్రయ అధికారులు చెప్పారు. దాడి కారణంగా నలుగురు ఇజ్రాయెల్ పారామెడిక్ సర్వీస్ సిబ్బంది గాయపడ్డారు. పాలస్తీనియన్లకు సంఘీభావంగా ఇజ్రాయెల్‌పై దాడి చేస్తున్న హౌతీ తిరుగుబాటుదారులు విమానాశ్రయంలో హైపర్‌సోనిక్ బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించారని అసోసియేటెడ్ ప్రెస్ నివేదించింది. విమానాశ్రయ దాడికి ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ ప్రతిజ్ఞ చేశారు: "ఎవరైతే మాకు హాని చేస్తారో, మేము వారికి ఏడు రెట్లు హాని చేస్తాము." అని ఆయన అన్నారు.

# శివాలయంలో వికసించిన బ్రహ్మకమలం



**చింతపల్లి తొవ్వ న్యూస్ మే 04:-** చింతపల్లి మండల కేంద్రం లో ఉన్నఅంతర్ల సోమలింగేశ్వర స్వామి ఆలయం లో అరుదైన బ్రహ్మకమలం వికసించి భక్తుల దృష్టిని ఆకర్షిస్తోంది. రాత్రి వేళల్లో మాత్రమే వికసించే ఈ పుష్పంఘనమైనపరిమళాలను వెదజల్లుతూ, ఆలయ పరిసరాలనుశు భ్రంగా,పవిత్రంగామార్చేసింది. పూజామం డపం సమీపంలోనిపూలకుండీలో నాటిన బ్రహ్మకమలం మొక్క ప్రస్తుతం ఐదు పుష్పాలను వికసించి అందరినీఆశ్చర్యానికి గురిచేస్తోంది.తక్కువసమయంలోనే పూర్తిగా వికసించే ఈ పుష్పం కోసం భక్తులు రాత్రివేళ ఆలయానికి చేరుకుంటూ, దానిని తిలకించేందుకు ఆసక్తిని చూపుతున్నారు. స్థానిక గ్రామస్తులు మరియు భక్తులుఈప్రకృతిరసాయనాన్ని ఆస్వాదిస్తూ, బ్రహ్మకమలం పూల వాసన అపూర్వంగా ఉంది, దర్శనం పొందడం అదృష్టంగా భావిస్తున్నాం అంటూ ఒకరితో ఒకరు పంచుకుంటున్నారు. సోమలింగేశ్వర స్వామి ఆలయ పురోహితురాలు కవడం శివానంద మాతాజీ ఈ వికాసాన్ని విశేషంగా పరిగణించి, భక్తుల సౌలభ్యం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ విశేష దృశ్యం



కేవలం గ్రామస్థులకే కాకుండా, పరిసర ప్రాంతాల ప్రజలకూ ఆకర్షణగా మారింది.

## పాక్‌పై భారత్ యుద్ధం చేసే

# అవకాశం : పాక్ రాయబారి



**న్యూఢిల్లీ, మే 04:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఏ క్షణమైనా పాక్‌పై భారత్ దాడి చేస్తుందంటూ ఇప్పటికే ఆ దేశంలో పలువురు మంత్రులు సైతం ప్రకటించారు. తాజాగా రష్యాలోని పాకిస్థాన్ రాయబారి మహమ్మద్ ఖలీద్ జమాలీ ఆదివారం మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. పాక్‌పై భారత్ దాడి చేసే అవకాశముందన్నారు. ఈ నేపథ్యంలో భారత్‌కు గట్టిగా బదులిస్తామని ఆయన తెలిపారు. ఆ క్రమంలో తమ వద్దనున్న అన్ని ఆయుధాలను భారత్‌పై ఉపయోగిస్తామన్నారు. అణ్వాయుధాలను సైతం భారత్‌పై ప్రయోగిస్తామని ఆయన కుండ బద్దలు కొట్టారు. పాకిస్థాన్ భూభాగంలోని కొన్ని ప్రాంతాలపై భారత్ దాడి చేస్తుందనేందుకు.. తమ వద్ద కొన్ని ఆధారాలు ఉన్నాయని తెలిపారు. భారత్‌కు చెందిన మీడియా చేస్తున్న పలు వ్యాఖ్యలు పూర్తి బాధ్యతారాహిత్యంతో కూడుకున్నవని ఆయన పేర్కొన్నారు. భారతదేశం, పాకిస్తాన్‌ల విషయానికి వస్తే.. బలాబలాల సంఖ్యా బలం గురించి ఈ చర్చలో తాము ప్రస్తావించకూడదనుకొంటున్నట్లు ఆయన చెప్పారు. భారత్‌పై తమ పూర్తి అస్త్ర శస్త్రాలను వినియోగించేందుకు తమ సైన్యానికి పాకిస్థానీ ప్రజల సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. మరోవైపు పాకిస్థాన్ మంత్రి హానీఫ్ అబ్బాసి స్పందించారు. భారతదేశంపై అణ్వాయుధాలతో దాడి చేసి ప్రతీకారం తీర్చుకుంటామని ఆయన బహిరంగంగానే బెదిరించారు. తమ దేశ ఆయుధాగారంలో..ఘోరి, షాహీన్, గజినీ క్షిపణులతోపాటు 130 అణ్వాయుధ వార్‌హెడ్‌లు భారతదేశం కోసమే ఉంచామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అంతేకాదు.. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం ద్వారా పాకిస్తాన్ నీటి సరఫరాను ఆపడానికి భారతదేశం ధైర్యం చేస్తే.. అది పూర్తి స్థాయి యుద్ధానికి సిద్ధం కావాల్సి ఉంటుందని అబ్బాసి వ్యాఖ్యానించారు. పాకిస్థానీలోని మరో మంత్రి అతుల్లా తరార్ సైతం ఇప్పటికే స్పందించారు. తమపై 24 నుంచి 36 గంటల్లో భారత్ సైనిక దాడులు జరుపుతోందనేందుకు తమ వద్ద విశ్వసనీయ వర్గాల సమాచారం ఉందని ఆయన పేర్కొన్నారు. ఓ వేళ భారత్ దాడి చేస్తే.. తాము చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. తరార్ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రధాని మోదీ.. భారత్ సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చిన సంగతి తెలిసిందే.

## బగలిహార్ డ్యామ్

# నీటిని నిలిపివేసిన



**న్యూఢిల్లీ:** సరిహద్దు టెర్రరిజంపై ఉక్కుపాదం మోహిన భారత్ పొరుగుదేశమైన పాక్‌పై కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ ఇటీవల తీసుకున్న నిర్ణయం పాక్‌లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇందులో భాగంగానే చెనాబ్ నదిపై ఉన్న బగలిహార్ డ్యామ్ (%దీుఝస్త్రశ్రీఅష్టుఙతీ ఏుఎ%) నుంచి నీటి ప్రవాహాన్ని భారత్ నిలిపివేసింది. జీలం నదిపై నిర్మించిన కిషన్ గంగ డ్యామ్ నుంచి కూడా ఇదే తరహాలో నీటిని నిలిపివేసేందుకు సన్నాహకాలు చేస్తోంది. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులను పొట్టనపెట్టుకున్న కిరాతక చర్యలో పాక్ ప్రమేయానికి ఆధారాలను నిర్ధారించిన భారత్ ఇందుకు ప్రతిగా దశబ్దాల క్రితం నాటి సింధు నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. 1960లో అంతర్జాతీయ అభివృద్ధి పునర్మిర్మాణ బ్యాంకు అయిన ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాక్ మధ్య కుదిరిన నీటి పంపిణీ ఒప్పందమే ఈ సింధు నదీ జలాల ఒప్పందం. దీనిపై అప్పటి భారత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పాక్ ప్రధాని అయూబ్ ఖాన్ సంతకాలు చేశారు. ఇరు వైరి దేశాల మధ్య శాంతియుత సహకారానికి అరుదైన ఉదాహరణగా ఇది నిలిచింది. 1965, 1971, 1999లో భారత్–పాక్ మధ్య యుద్ధాలు జరిగినా ఈ ఒప్పందం తట్టుకుని నిలిచింది. కానీ ఇప్పుడు ఆ ఒప్పందం నిరవధికంగా రద్దయింది. కాగా, సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం ద్వారా పాకిస్థాన్‌కు నీటి సరఫరాను ఆపడానికి భారతదేశం ధైర్యం చేస్తే అది పూర్తి స్థాయి యుద్ధానికి సిద్ధం కావాల్సి ఉంటుందని పాక్ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తోంది. భారతదేశంపై అణ్వాయుధాలతో దాడి చేసి ప్రతీకారం తీర్చుకుంటామని పాకిస్థాన్ మంత్రి హనీఫ్ అబ్బాసి హెచ్చరించారు. అయితే పహల్గాం ఉగ్రదాడులకు పాల్పడ్డవారని, వారి వెనుక ఉన్న వారిని వేటాడి పట్టుకుంటామని భారత్ హెచ్చరించడంతో పాటు ఇందుకు అవసరమైన లక్ష్యాలు, తేదీ, సమయం నిర్ధారించుకునేందుకు సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చింది.

## మరోసారి మానవత్వం చాటుకున్న

# మాజీ మంత్రి హరీష్‌రావు



**సంగారెడ్డి:** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు మరోసారి మానవత్వం చాటుకున్నారు. సదాశివపేట మండలం పెద్దాపూర్ సమీపంలో ముంబై నేషనల్ హైవేపై లారీ బోల్తాపడటంతో రెండు కార్లు ధ్వంసం అయ్యాయి. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. అక్కడ ఉన్న పరిస రాలు భయాంకరంగా మారాయి. ప్రమాదం జరగడంతో క్షతగాత్రులు అర్తనాదాలు చేశారు. దీంతో ఆ ప్రాంతాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇదే సమయంలో జహీరాబాద్ పర్యటనకు వెళ్తున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు ఈ ప్రమాదాన్ని చూసి ఆగిపోయారు. ఒక్క క్షణం ఆగకుండా వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. తన పక్కన ఉన్న సిబ్బందిని, స్థానికులను అప్రమత్తం చేశారు. అప్పటికే గాయపడ్డ వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్వయంగా తన వాహనంలో క్షతగాత్రులను ఎక్కించి, చికిత్స నిమిత్తం దగ్గరలోని ఆస్పత్రికి హరీష్‌రావు తరలించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడి ప్రమాద పరిస్థితులను వివరించారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని హరీష్‌రావు సూచించారు. హరీష్‌రావు చూపిన చొరవతో బీఆర్ఎస్ నేతలు, ప్రజలు ప్రశంసించారు. తనకు రాజకీయ ప్రయోజనాల కన్నా ప్రజల ప్రాణాలే ముఖ్యమనేలా హరీష్‌రావు చర్యలు చేపట్టారని బీఆర్ఎస్ నేతలు కొనియాడారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## బెర్క్‌షైర్‌తో 60 ఏళ్ల బంధాన్ని

# వీడనున్న వారెన్ బఫెట్..

### తదుపరి సీఈవోగా గ్రెగ్ అబెల్..!

**న్యూఢిల్లీ, మే 04:** ప్రపంచ దిగ్గజ బిజినెస్ మ్యాన్ వారెన్ బఫెట్ బెర్క్‌షైర్ హాత్‌వే సీఈవో పదవిని త్వరలో వీడనున్నారు. ఈ మేరకు ఆయన తన రిటైర్మెంట్ ప్రణాళికలను ప్రకటించారు. 2025 ఏడాది చివరికల్లా బెర్క్‌షైర్ సీఈవో పదవి నుంచి వైదొలుగుతానని శనివారం జరిగిన వార్షిక వాటాదారుల సమావేశంలో ఆయన వెల్లడించారు. తన రెండో కుమారుడు హువర్డ్ బఫెట్ కంపెనీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపడతారని గ్రెగ్ అబెల్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తారని ప్రకటించారు. తన పదవీ విరమణ, గ్రెగ్‌ను చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నియమించాలనే నిర్ణయాలు తన కుటుంసభ్యులకు తప్ప గ్రెగ్‌కు కూడా తెలియవని బఫెట్ చెప్పారు. బెర్క్‌షైర్ హాత్‌వేను నడిపించడానికి అబెల్ సరిపోతారని చాలామంది పెట్టుబడిదారులు నమ్ముతున్నప్పటికీ, అతడు పెట్టుబడులను ఎలా డీల్ చేయగలడనే అనుమానాలను పలువురు లేవనెత్తారని అన్నారు.

# బాక్సాఫీస్ దగ్గర హిట్ 3 ఊచకోత..

### వంద కోట్లకి చేరువలో అర్జున్ సర్కార్ మూవీ







ఈ మధ్య కాలంలో బాక్సాఫీస్‌ని షేక్ చేసిన చిత్రాలలో నాని హిట్ 3 చిత్రం ఒకటి. ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందో మనం చూస్తూనే ఉన్నాం. మొదటి రోజు ఈ మూవీకి 43 కోట్ల రేంజ్‌లో గ్రాస్ కలెక్షన్స్ వచ్చాయి . ఇక రెండు రోజుల్లోనే నాని సినిమాకు 62 కోట్లు దాటాయి. ఇక మూడో రోజు కూడా మంచి నంబర్ వస్తుందని అంతా అనుకున్నారు. ట్రేడ్ వర్గాల అంచనాలకు తగ్గట్టుగా ఈ మూవీకి మూడు రోజుల్లో అదిరిపోయే వసూళ్లు వచ్చాయి. శనివారం ఒక్క రోజే రూ.20 కోట్లు వసూలు చేసిన ఈ సినిమా, థియేటర్లలో హౌస్‌ఫుల్ బోర్డులతో దూసుకెళ్తోంది. హిట్ 3 చిత్రానికి మూడు రోజుల్లో 82 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు రాగా, ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. వాల్ పోస్టర్ టీం వదిలిన ఈ కలెక్షన్ పోస్టర్ ఇప్పుడు వైరల్ అవుతోంది. ఈ లెక్కన ఆదివారం నాడు మరింతగా కలెక్షన్స్ పెరిగే అవకాశం లేదు. వీకెండ్‌లోనే ఈ చిత్రం వంద కోట్ల మార్క్ చేరుకుంటుందని ట్రేడ్ పండితులు భావిస్తున్నారు. వర్డ్ ఆఫ్ మౌత్, అద్భుతమైన ఆక్యుపెన్సీతో ఈ సినిమా అంతటా మంచి రెస్పాన్స్ దక్కించుకుంటుంది. . నార్త్ అమెరికాలో కూడా 'హిట్ 3' జోరు చూపిస్తోంది. ఇప్పటికే %వి%1.8 మిలియన్లు వసూలు చేసిన ఈ చిత్రం, %వి%2 మిలియన్ల క్లబ్‌లోకి అడుగుపెట్టే దిశగా దూసుకెళ్తోంది.ఈ సినిమా కోసం నానా ఎంతలా కష్టపడ్డాడో అందరికీ తెలిసిందే. షూటింగ్ చేస్తుండగా నానికి గాయాలు అయ్యాయి. తలకి గాయం, మొహానికి ఫైర్ అంటుకోవడం , రక్తం కారిన, కుట్లు వేసినా, ఫైర్ అంటుకున్నా కూడా అవేమి లెక్క చేయకుండా షూటింగ్ చేశాడు. తాను పడిన కష్టానికి మంచి ప్రతిఫలం వస్తుండడంతో నాని కూడా ఫుల్ హ్యాపీగా ఉన్నారు. చిత్రానికి మిక్కీ అద్భుతంగా బీజీఎం ఇచ్చాడని, ఏ సీన్‌కు ఎంత ఇవ్వాలి.. ఎక్కడ ఎంత కొట్టాలో అక్కడ అంతే కొట్టాడని, తనకు ఎలాంటి అవుట్ పుట్ అడిగానో అలాంటి అవుట్ పుట్ ఇచ్చాడని దర్శకుడు శైలేష్ రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. మొత్తానికి ఈ చిత్రం నాని కెరియర్‌లో వన్ ఆఫ్ ది బెస్ట్ మూవీగా నిలిచింది.



## సుధీర్‌తో గొడవలపై ఎట్టకేలకి స్పందించిన రష్మీ గౌతమ్

బుల్లితెరపై మంచి క్రేజ్ తెచ్చుకున్న జంటలలో సుడిగాలి సుధీర్, రష్మీ జంట ఒకటి. సుడిగాలి సుధీర్, రష్మి గౌతమ్ అంటే కేరాఫ్ జబర్దస్త్ కామెడీ షో అనే చెప్పాలి. వీళ్ళకు గుర్తింపు తీసుకొచ్చింది ఈ షోనే. అంతకుముందు సుధీర్, రష్మి అంటే ఎవరో కూడా ఎవరికీ పెద్దగా తెలియదు. జబర్ధస్త్‌లోకి అడుగుపెట్టిన తర్వాత రష్మీ, సుధీర్‌లకి ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. వీరిద్దరు రియల్ లవర్స్ అన్న మాదిరిగా బిల్డప్ ఇవ్వడంతో త్వరలో పెళ్లి కూడా చేసుకుంటారని నెట్టింట అనేక ప్రచారాలు జరుగుతూ ఉన్నాయి. గత తొమ్మిదేళ్లుగా ఈ ఇద్దరు తమ ఫ్యాన్స్‌ని ఎంతగానో ఎంటర్‌టైన్ చేస్తూ ఉన్నారు. ఇద్దరూ ఒక షోలో కనిపించినా, ఇద్దరూ కలిసి ఈవెంట్ చేసినా, ఈ ఇద్దరి మీదే ఈవెంట్ చేసినా అది సూపర్ హిట్ కావల్సిందే. మంచి క్రేజ్ తెచ్చుకున్న ఈ జంట ఇటీవల ఎక్కడా కూడా కలిసి కనిపించడం లేదు. మల్లెమాల, ఈటీవీ ప్రోగ్రాంలలో రష్మీ సుధీర్ జంటగా కనిపించింది చాలా తక్కువ. జబర్ధస్త్, ఢీ షోలలో ఇంతకు ముందు ఈ ఇద్దరూ కలిసి ప్రేక్షకులను అలరించేవారు. అయితే ఇప్పుడు మాత్రం సుధీర్ రష్మీ కలిసి ఏ ప్రోగ్రాం చేయడం లేదు. దీంతో ఇద్దరి మధ్య గొడవలు వచ్చాయని, ఒకరంటే ఒకరికి పడడం లేదనే ప్రచారాలు కూడా సాగాయి. రష్మీ గౌతమ్ ఎన్ని సార్లు ఫోన్ చేసిన కూడా సుధీర్ పట్టించుకోవడం లేదని, హీరో అయ్యాక సుధీర్.. ఆమెని దూరం పెట్టాడని ఎన్నో ప్రచారాలు సాగేవి. వీటిపై తాజాగా రష్మీ స్పందించింది.మా ఇద్దరి మధ్య ఎలాంటి గొడవలు లేవు. ఏదైనా ఈవెంట్ ఉంటే మాత్రమే తప్పక కలుస్తాము. అప్పుడు ప్రొఫెషనల్ గానే ఉంటామని చెప్పుకొచ్చింది. సుధీర్ తో తనకి ఎప్పుడు ఎలాంటి గొడవలు కాలేదు. మేము కలిసి పని చేయాలని కాబట్టి కోపతాపాలకి పోయే అవకాశం లేదు.తిరిగి ఇద్దరు బుల్లితెరపై కలిసి సందడి చేసే అవకాశం ఉందా అని అడగ్గా, అందుకు స్పందించిన రష్మీ గౌతమ్.. అది నా చేతిలో లేదు. ఆ నిర్ణయాలు సుధీర్ వ్యక్తిగతం కూడా. వాటి గురించి నేను ఏమి మాట్లాడలేను అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం రష్మీ గౌతమ్ శ్రీదేవి డ్రామా కంపెనీ షోతో అలరిస్తుండగా, సుధీర్ ఫ్యామిలీ స్టార్ షోతో సందడి చేస్తున్నారు.

## 'హరి హర వీరమల్లు' ఫైనల్ షెడ్యూల్ కోసం పవన్ రెడీ



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న 'హరి హర వీరమల్లు' చిత్రం చారిత్రక నేపథ్యంలో రూపొందుతోంది. 'రూల్స్ రంజన్' ఫేమ్ జ్యోతి కృష్ణ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రెండు భాగాలుగా రానున్న ఈ సినిమా మొదటి భాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, వీడియో గ్లింప్స్, పాటలతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మొదటి భాగం చిత్రీకరణ దాదాపు ముగింపు దశకు చేరుకుంది. అయితే, పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో బిజీగా ఉండటం వల్ల మిగిలిన చిత్రీకరణ వాయిదా పడుతూ వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు మళ్ళీ ఈ చిత్ర షూటింగ్ ప్రారంభం కానుంది. తాజా సమాచారం ప్రకారం, పవన్ కళ్యాణ్ మే 4 నుండి షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు తెలుస్తుంది. మే 7-8 తేదీలలో షూటింగ్ పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఆ తర్వాత పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రారంభించనున్నారు. ఈ సినిమాలో మొత్తం 6 యాక్షన్ సీక్వెన్స్‌లు ఉండగా, 20 నిమిషాల నిడివి గల ఒక యాక్షన్ సీక్వెన్స్‌ను పవన్ కళ్యాణ్ స్వయంగా రూపొందించారు. ఈ సీక్వెన్స్‌లో 1100 మంది పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ స్టూడియోలో 61 రోజుల పాటు చిత్రీకరించారు. దీని కోసం పవన్ ఎంతో కష్టపడ్డారని, అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్లతో చర్చించారని దర్శకుడు తెలిపారు. సినిమా మొత్తంలో ఇదే హైలైట్ కానుందని ఆయన పేర్కొన్నారు. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటులు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. సంగీత దిగ్గజం ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి సంగీతం మరియు నేపథ్య సంగీతం అందిస్తున్నారు.

## త్రిష బర్త్‌డే.. 'విశ్వంభర' నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్

టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీల్లో ఒకటైన విశ్వంభర సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న ఈ సోషియో ఫాంటసీ చిత్రం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే మువీ నుంచి విడుదలైన టీజర్‌కు మంచి స్పందన లభించింది. అయితే ఈ మూవీలో కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. నేడు త్రిష పుట్టినరోజు కావడంతో మూవీ నుంచి స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. త్రిష ఇందులో అవని అనే పాత్రలో కనిపించబోతుంది. చీరకట్టులో ఆమె మెరిసిపోతూ కనిపించారు. 'బింబిసార' ఫేమ్ వశిష్ట ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్, విక్రమ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. మరోవైపు, ఈ సినిమా విడుదల తేదీని కూడా త్వరలోనే ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఫస్ట్ సింగిల్ విడుదలతో సినిమా ప్రమోషన్స్ ఊపందుకోగా, రిలీజ్ డేట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# తొవ్వ

సామాన్యుని ఆవేదన అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి 01 | సంచిక 289 | సోమవారం | తేదీ, 05-05-2025





## ఘనంగా భగీరథ మహర్షి జయంతి



తొవ్వ , మహబూబాబాద్ మే 04:
ఆదివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో "భగీరథ మహర్షి" జయంతి వేడుకలు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో లు హాజరై భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, సిబ్బంది శ్రీనివాస్, సాగర, ఉప్పర సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతు రాజకీయాలు చేయడం తగదు

**రాహుల్ గాంధీ గారి పోరాటం తోనే నరేంద్ర మోదీ కులగణ ప్రకటన చేశారు**

**ప్రజాస్వామ్య రక్షణే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లక్ష్యం**

**మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క కు గాజా మాల తో ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

తొవ్వ ,ములుగు ,మే 04:
కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతు రాజకీయాలు చేయడం తగదని ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ పోరాటం తోనే నరేంద్ర మోదీ కులగణ ప్రకటన చేశారని ప్రజాస్వామ్య రక్షణే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లక్ష్యంగా ముందుకు సాగాలని మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క అన్నారు ఆదివారం ములుగు లీల గార్డెన్లో జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ అధ్యక్షతన జరిగిన సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ డాక్టర్ సీతక్క లు పాల్గొన్నారు ముందుగా గట్టమ్మ దేవస్థానములో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బైక్ ర్యాలీ గా లీల గార్డెన్ లో జరిగిన సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరయ్యారు . బీసీ సంక్షేమశాఖ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ దేశాన్ని పాలిస్తున్న బీజేపీ కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయాలు చేస్తుందని ఇది దుర్మార్గమైన ఆలోచన చేస్తోందని ఆరోపించారు. ఈ చర్యతో దేశ విచ్ఛిన్నానికి దారితీస్తున్నారన్నారు. దేశ నిర్మాణం ఉన్నతంగా జరగాలని కాంగ్రెస్ కోరుకుంటోందని పేర్కొన్నారు. అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని, ఈ కార్యక్రమములో మాజీ శాసన సభ్యుడు పొదెం వీరయ్య. జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఇంచార్జీలు కైలాష్ నేత సాంబయ్య జిల్లా గ్రంథమాల సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రామ పాదం మోపిన" శ్రీరామగిరి "లో రామ మందిరం నిర్మాణం

**జన్మజన్మల పుణ్యఫలం మందిర నిర్మాణంలో భాగస్వామ్యం**

**ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్రావు**

**భక్తిపారవశ్యంలో ఆడి పాడిన గ్రామస్తులు**



తొవ్వ, నెల్లికుదురు, మే 04

శ్రీ మహా విష్ణువు రామావతార సమయంలో శ్రీరాముడు అరణ్యవాసంలో ఉన్నప్పుడు సీతాదేవిని రావణుడు అపహరించిన కాలంలో సీతా అన్వేషణకై వెళ్తున్న క్రమంలో గ్రామంలోని గుట్టపై పాదం మోపి రామలింగేశ్వర స్వామిని ప్రతిష్టించి గ్రామాన్ని శ్రీరామగిరిగా నామకరణం చేసిన సీతారామచంద్రస్వామికి చెందిన రామ మందిరం గ్రామంలో నిర్మాణం చేయడం అందులో భాగస్వామ్యం కావడం జన్మజన్మల పుణ్యఫలమని శాసనమండలి సభ్యులు గ్రామ అభివృద్ధి ప్రదాత తక్కల్లపల్లి రవీందర్ రావు అన్నారు. ఆదివారం గ్రామస్తుల సహకారంతో నిర్మాణం చేయనున్న శ్రీ సీతారామచంద్రస్వామి మందిర నిర్మాణం పనులకు భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్ రావు సంధ్యారాణి దంపతులు ప్రధాన పూజారి కపిలవాయి కృష్ణమూర్తి, హైదరాబాద్ వాస్తవ్యులు వాస్తు శాస్త్ర ప్రావీణ్యులు లక్ష్మీనరసింహస్వామి, ఉపాసకులు కండ్లకుంట జ్వాల నరసింహమూర్తి, బుచ్చమాచార్యులు ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణలు నడుమ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కుల మత లింగ వర్ణ భేదం లేకుండా అందరూ ఐకమత్యంతో రామమందిర నిర్మాణం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాల అన్నారు. అందులో భాగంగా తన వంతుగా నిర్మాణానికి ఎమ్మెల్సీ నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రశాంతతకు నిలయమైన శ్రీరామగిరిలో ఏ కార్యక్రమం చేపట్టిన విజయవంతం చేస్తున్న గ్రామస్తులను అభినందించారు. ఆధ్యాత్మిక భావనతోపాటు అంతరించిపోతున్న కలలను వెలికితీస్తున్న శ్రీ వివేకానంద సాంస్కృతిక సమితి సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం నిర్వాహకులు దంపతులకు నూతన వస్త్రాలను బహుకరించారు. కాగా మూలవిరాట్ విగ్రహాలను జిపి అవెన్యూ సంస్థ ఎండి గాజుల ప్రభాకర్ డైరెక్టర్ నరేందర్ మూలవిరాట్ విగ్రహాలను బహుకరిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డోనికేన జ్యోతి, మాజీ ఎంపీటీసీలు ఆదూరి సుభాషిని, డోనికె న శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, భరసా మండల నాయకులు కొత్తపల్లి రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు బెల్లి నరసయ్య, రామగిరి ఉప్పలయ్య , నర్సింగం అశోక్, దొనికెన మల్లయ్య గౌడ్, గొల్లపల్లి యాదగిరి గౌడ్ (విశ్రాంత కండక్టర్) పిఏసిఏస్ డైరెక్టర్ మద్దెల సమ్మయ్య, వివేకానంద సాంస్కృతిక సమితి వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఆ దూరి కళాధర్ రాజు, అధ్యక్షులు బొమ్మిడి వినోద్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా గుడి ప్రతిష్ట సన్నాహక సమావేశం



తోవ్వ ,సంస్థాన్ నారాయణపూర్ మే 04బీ

సంస్థాన్ నారాయణపురం మండలంలోని వాయిల పెల్లి గ్రామంలో ముత్యాలమ్మ గుడి పున:ప్రతిష్ట ఘనంగా నిర్వహించాలని ఆదివారం గ్రామా ప్రముఖులు సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వావిళ్ళపల్లి గ్రామ అభివృద్ధి ప్రదాత జక్కర్తి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ముత్యాలమ్మ గుడికి అయ్యో ఖర్చు లో తాను 50% భరీస్తానని 1,00,000 భారీ విరాళం అందజేశారు .అదే విధంగా ఎల్లపుడూ గ్రామ అభివృద్ధికి అవసరమైన ఆర్థిక సాయం చేస్తానని, గుడి అభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన పేర్కొన్నారు. అలా పేర్కొనడంతో అప్పటికప్పుడు ముత్యలమ్మ గుడికి రాగి దర్వాజ దాత కోల అబ్బయ్య..కార్యక్రమంలో పెద్దల మాజీ ప్రజప్రతినిధులు పాల్గొని తాము కూడా రాజకీయాలకతంగా గుడి అభివృద్ధికి సహకరిస్తామని అదేవిధంగా తమ వంతు కూడా ఆర్థిక సహాయం చేస్తామని, ఎమ్మార్వో గారి సంకల్పాన్ని పొగుడుతూ యువత ప్రజలు అందరూ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు భక్తులు యువత పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ.....

తోవ్వ ,సంస్థాన్ నారాయణపూర్ మే 04:

వాయిల్లపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతకాయల జంగయ్య ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీని ఆదివారం నిర్వహించారు . బాధితులు చింతకాయల రామస్వామికి 60 వేల రూపాయల చెక్ లను పంపిణి చేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు



వంగూరి సత్తయ్య, ఐతరాజు చంద్రయ్య శ్రీరాముల మైసయ్య, జక్కర్తి యాదయ్య, పెద్దగొని స్వామి, శ్రీరాముల రవి, వావిళ్ళ శ్రీకాంత్, బొమ్మరిగోని శేఖర్, చింతకాయల నరేష్,దుబ్బాక శంకర్, ఇతరులు తంగళ్ళ సత్తయ్య, గూని దశరథ తదితరులు గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు. ఆరోగ్య సంబంధిత అత్యవసరాలు వంటి సందర్భాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో తోడ్పడుతోందని వారు పేర్కొన్నారు.

సోమవారం | తొవ్వ | 05-05-2025

## కొడకండ్ల మండలంలో ఘనంగా జరిగిన దేవతల ఉత్సవాలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ,



తొవ్వ ,పాలకుర్తి ,మే 04:
కొడకండ్ల మండల పరిధిలోని చేరువుముందు తండాలో గ్రామ దేవత ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు, అలాగే మండల కేంద్రంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠ మహేశ్వర స్వామి వారి వార్షిక పండుగలు అత్యంత వైభవంగా నిర్వహించారు . ఈ కార్యక్రమాల్లో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ పండుగలు సంస్కృతిని ప్రతిబింబిస్తాయని అభివృద్ధికీ, ఆధ్యాత్మిక శాంతికీ మూలస్తంభాలవంటివని గ్రామ దేవతల పూజల ద్వారా మన ఆచారవ్యవస్థ, సంస్కృతి నిలిచిపోతుందన్నారు . సమాజంలో ఐక్యత, సౌభ్రాత్రతకు ఇవి దోహదపడతాయన్నారు .ప్రజలు సంఘటితంగా గ్రామాభివృద్ధిపై దృష్టిసారించాలాన్నారు . తండాలలో తాగునీరు, విద్య, ఆరోగ్య రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలియజేశారు. గౌడ కులస్తుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు గ్రామస్థులకు పూర్తిగా అందుబాటులోకి వచ్చేలా చొరవ తీసుకుంటానన్నారు..ఈ పూజా కార్యక్రమాల్లో మహిళలు, యువత, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు మరియు పూజారులు శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారికి సన్మానం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నార

## అక్కంపల్లి లో రాజ్యాంగ పరిరక్షణకై పాదయాత్ర




తొవ్వ ప్రతినిధి వలిగొండ యాదాద్రి జిల్లా:మే 04:
వలిగొండ మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణకై పాదయాత్ర నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదని అన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, కాంగ్రెస్ నాయకులు బత్తిని సహదేవ్ గౌడ్, బోళ్ల శ్రీనివాస్ ,కాసుల వెంకన్న గౌడ్, చిలుకూరి సత్తిరెడ్డి, కొండూరు సాయి, బత్తిని వరుణ్ ,దేశి రెడ్డి వీరారెడ్డి ,నిమ్మల కృష్ణ, నిమ్మల వెంకటేష్, బుంగమట్ల మచ్చ గిరి ,సంతోషి రెడ్డి, కనక బోయిన ప్రసాద్, బుంగమట్ల రాములు, నిమ్మల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఐలు ఆధ్వర్యంలో మే 10 ,11 తేదీ లలో జరిగే రాష్ట్ర స్థాయి శిక్షణ శిబిరాలను జయప్రదం చేయాలి

### ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మమిడి వెంకట్ రెడ్డి

యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: మే 04
న్యాయవాదులు తమ వృత్తి నైపుణ్యతను పెంపొందించుకోవాలని ఆదివారం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు ఆధ్వర్యంలో మే 10, 11 తేదీలలో మంచిర్యాలలో నిర్వహించే రాష్ట్రస్థాయి శిక్షణ తరగతుల కు హాజరై జయప్రదం చేయాలని ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి కోరారు. ముఖ్యమైనటువంటి అంశాలపై ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్, ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామినేషన్, ప్లీడింగ్ అండ్ డ్రాఫ్టింగ్స్, నూతన చట్టాలపై అవగాహన తరగతులు నిర్వహించడం జరుగుతుందనీ ఆయన అన్నారు. నిరంతరం సమస్యల పరిష్కారం కోసమే పోరాటాలే కాకుండా వృత్తికి సంబంధించి అధ్యయనం అధ్యయనం సమాజం అధ్యయనం కూడా ముఖ్యమని ఆయన అన్నారు. కావున జిల్లాలో ఉన్నటువంటి న్యాయవాదులు ఈ శిక్షణ తరగతులకు హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా గౌరవ అధ్యక్షులు కుక్కదువ సోమయ్య, అధ్యక్షులు బోల్లెపల్లి కుమార్, ఉపాధ్యక్షులు తడాక మోహన్, పాల్వంచ జగతయ్య, ఎండి నిహాల్, సహాయ కార్యదర్శులు సూదగాని శ్రీహరి, సీసా శ్రీనివాస్ చింతల రాజశేఖర్ రెడ్డి బొడ్డు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# దాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

## రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి



యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: మే 04 రామన్నపేట మండలంలో దాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలును వేగవంతం చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు వెంటనే జమ చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నీర్నెంల గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అనంతరం మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో దాన్యం పోసి నెలలు గడుస్తున్నా కొనుగోలు వేగవంతం కాకపోవటంతో వాతావరణంలో మార్పులు, వర్షాల మూలంగా రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు.పట్టాలు కిరాయికి తేవడంతో ఆర్థిక భారం అవుతుందని అన్నారు. లారీల కొరత ఉండటంతో అన్లోడింగ్ ఆలస్యమవుతుందన్నారు. లారీలు, గన్నీ బ్యాగుల కొరతను నివారించాలన్నారు.ఎ గ్రేడ్ దాన్యాన్ని కూడా బి గ్రేడ్ దాన్యంగా కొనుగోలు చేయడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. దాన్యం కొనుగోలు చేసిన 48గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలన్నారు. ఇప్పటికే నీరు లేక పంటలు ఎండిపోయిన మరియు వడగాండ్ల వానతో మరింత నష్టపోయిన్న రైతులు మార్కెట్లో పోసి కాలయాపన చేయడంతో ఆందోళన చెందుతున్నారని వెంటనే అధికార, ప్రభుత్వ యంత్రాంగం చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్,జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య, మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, బండ జగన్మోహన్ రెడ్డి, నాగటి అంజయ్య, బోయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## ఖానాపురం మండల బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం.....

### ముఖ్య అతిథులు వరంగల్ జిల్లా హడక్ కమిటీ బాధ్యులు ఎండి చాంద్



తొవ్వ, ఖానాపురం, ప్రతినిధి, మే04: ఖానాపురం మండల కేంద్రంలోని పాత గ్రామపంచాయతీ ఆవరణంలో ఖానాపురం మండల బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా హాడ్ హక్ కమిటీ బాధ్యులు ఎండి చాంద్ పాషా, మడిపెద్ది వెంకన్న, మద్దికుంట్ల యాదగిరి హాజరైనారు. ఈ యొక్క సమావేశంలో బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం మండల నూతన కమిటీని వీరి యొక్క ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గాదరి మల్లయ్య, ఉపాధ్యక్షులు ఎస్ కే చిన్న యాకూబ్, ప్రధాన కార్యదర్శి జన్ను జంపయ్య, సహాయ కార్యదర్శి ఎండి యాకూబ్, కోశాధికారి జెర్రిపోతుల అజయ్, గౌరవ అధ్యక్షులు ఎస్కే సైదులు, ముఖ్య సలహాదారులు మానాని సంపత్, గుగ్గిళ్ళ రాజు, కార్యవర్గ సభ్యులు కాసర్ల గట్టు మల్లు, బొడ్డుపల్లి మొగిలి, జన్ను సాంబయ్య, కుడి మాల సారంగం, ఎస్.కె మొహమ్మద్, ఎస్కే బెరం సైదులు, ఎస్కే సాజిత్ పాషా, రాజు, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం పనిచేయాలి

### స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేయాలి

### మహిళా కాంగ్రెస్ సంస్థాగత జిల్లా ఇన్చార్జి రవళి రెడ్డి.



తొవ్వ ,మహబూబాబాద్ ప్రతినిధి ,మే 09: పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు కృషిచేయాలని మహిళా కాంగ్రెస్ సంస్థాగత జిల్లా ఇన్చార్జి రవళి రెడ్డి అన్నారు ఆదివారం స్థానిక మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించారు జిల్లా ఇన్చార్జి రవళి రెడ్డి మాట్లాడుతూ ఏఐసీసీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాలమేరకు మహబూబాబాద్ లో కార్యక్రమం నిర్వహిస్తున్నామని గతంలో కాంగ్రెస్ పార్టీకి పనిచేసి కుటుంబాన్ని సైతం లెక్కచేయకుండా పార్టీ కోసం కష్టపడినటువంటి కార్యకర్తలను గుర్తించి వారికి పార్టీలో ప్రథమ స్థానం కల్పించి వారికే పదవులు ఇస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ , వెన్నెం శ్రీకాంత్ రెడ్డి , మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరి

# గొల్ల కురుమలకు రెండు లక్షల నగదు బదిలీ అమలు చేయాలి....

## సొసైటీ ఎన్నికలు పశుసంవర్ధక శాఖ ఆధీనంలోనే నిర్వహించాలి.

## జీఎంపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్

తొవ్వ మహబూబాబాద్ మే 4.:






ప్రభుత్వంగొల్లకురుమలకు 2లక్షల నగదు బదిలీ ద్వారా రెండోవిడుత గొర్రెల పంపిణీ చేస్తామని ఇచ్చిన హామినిచ్చి అమలు చేయాలని గొల్ల కాపర్ల గ్రామీణ సహకార సంఘాలకు ఎన్నికలు పాత పద్ధతిలోని పశు సమర్ధక శాఖ ద్వారానే ఎన్నికలు జరపాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా కమిటీ సమావేశం మహబూబాబాద్ జిల్లా కేంద్రం సంఘం కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ హాజరై మాట్లాడుతూ, గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేసినట్టే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గొల్ల కురుమలకు 2 లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా హామీని నెరవేర్చకుండా పాత ప్రభుత్వం అడుగుజాడల్లో నడుస్తుంది. అవినీతి సాకుతో నేటి ప్రభుత్వం గొర్రెలివ్వకుండా డి.డి.ల డబ్బులు రిటర్న్ ఇవ్వడం విడ్డూరంగా ఉంది. పశువైద్యశాలల్లో ఎలాంటి మందులు అందుబాటులో ఉండటంలేదు. రెండేండ్ల నుండి కనీసం నట్టల మందులు కూడా ఇవ్వటంలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీరోజు వీధి కుక్కల దాడులు, రకరకాల ప్రమాదాల్లో వందలాది గొర్రెలు చనిపోతున్నాయి. గొర్రెల కాపరులపై రాష్ట్ర వ్యాప్తంగా ఫారెస్టు అధికారుల దాడులు పెరుగుతున్నాయి. రైతు భీమా ఉందనే కారణం చూపి ప్రమాదవశాత్తు మరణిస్తున్న గొర్రెల కాపరులకు ఎక్స్రేషియో ఇవ్వడంలేదన్నారు . రోజురోజుకు గొర్రెల దొంగతనాలు పెరిగిపోతున్నాయి. గొల్లకురుమల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానం లేదు. ఇప్పటికీ పశు సంవర్ధక శాఖకు ప్రత్యేక మంత్రి లేరు. ముఖ్యమంత్రి దగ్గరే ఆ శాఖ ఉండటంతో ఎవరిని కలిసే అవకాశం ఇవ్వటం లేదు. శాఖకు శాశ్వత డైరెక్టర్ను, ఇతర అధికారులను నియమించడంలేదు. సమస్యలను ఎవరికి మొర పెట్టుకోవాలో అర్థం కాని స్థితిలో గొర్లకాపరులున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురి అవుతున్నారూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని, లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జి.ఎం.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్, జిల్లా నాయకులు కొమ్మనబోయిన యాకయ్య గంధ్రకోటి కుమార్ , దూదిమెట్ల మోహన్ రావు చిత్తారి సోమన్న, ఆమడగాని రఘు, శ్రీను, తండ మహేష్, గజ్జి మల్లేష్ ,సత్తి ధోని కొమ్మనబోయిన వెంకన్న, రాజు, దేవన బోయిన మల్లేష్, సోమన బోయిన లింగయ్య, నదునూరి లింగయ్య శంకర్, కొండ రాము, బయ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కవి సమ్మేళనానికి దేవులపల్లి రమేశ్ కు ఆహ్వానం

తొవ్వ సిద్దిపేట, నంగునూర్ మే 04:




సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన కవి రచయిత దేవులపల్లి రమేశ్ కు హైదరాబాద్ లో ఈ నెల 8వ తేదీ న త్యాగరాయ గాన సభ చిక్కడపల్లిలో జరిగే తెలుగు భాషకు పట్టాభిషేకం, , తెలుగు భాషా చైతన్య సమితి, 12వ వార్షికోత్సవం వేడుకలో అంతర్జాతీయ కవి సమ్మేళనం లో తెలుగు బాష అంతర్జాతీయ సదస్సు,లో పాల్గొనాల్సిందిగా వ్యవస్థాపక అధ్యక్షులు పి.బడేసాబ్, సమన్వయకర్త డాక్టర్ వి. జయప్రకాష్, కవి సమ్మేళనం నిర్వాహకులు డా.రాధా కుసుమ తనకు ఆహ్వానం పంపినట్లు దేవులపల్లి రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో అవకాశం రావడం చాలా సంతోషకరమని, తెలుగు భాష గొప్పతనం, గురించి కవితా గానం చేస్తున్నట్లు రమేశ్ పేర్కొన్నారు. ఇంతటి మంచి అవకాశం వచ్చినందుకు సంతోషిస్తున్నానని తెలుగు భాష అభివృద్ధి కొరకు కృషి చేస్తానని తెలుగు భాషను కాపాడుకోవాల్సిన ప్రతి తెలుగు వారి మీద ఉందని అన్నారు.

## కిరాణా వర్తక సంఘం జిల్లా అధ్యక్షునిగా సోమ రత్నశేఖర్ ఘన విజయం

తొవ్వ .ప్రతినిధి మే 04:

మహబూబాబాద్ జిల్లా కిరాణా వర్తక సంఘం జిల్లాఅధ్యక్షునిగా సోమ రత్నశేఖర్ ఘన విజయం.మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని కిరాణావర్తకసంఘంభవనంలో కిరాణం అండ్ జనరల్ వర్తక సంఘం ఎన్నికలు హోరాహోరీగా సాగాయి. ఈ...ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా సోమరత్నశేఖర్ ఘన విజయం సాధించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా బద్రీనాథ్, జిల్లా కోశాధికారిగా గుండా మధురెడ్డి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా జిల్లాఅధ్యక్షులు సోమ రత్నశేఖర్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఆశీర్వదించి, ఈపదవులు ఇచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.